TELTEL/2023/87917

జనంవెలుగు

అనునిత్యం అక్షరసత్యం

www.janamvelugu.com, janamvelugu2023@gmail.com

విలేఖర్లు కావలెను

జనం వెలుగు న్యూస్ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా అన్ని ప్రాంతాలనుండి జిల్లా మరియు మండల విలేఖరులు కావలెను

ఆసక్తి కలవారు వెంటనే సంప్రదించండి

9603322119

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 02 | సంచిక : 324 | శుక్రవారం 14 - 02 - 2025 | ఎడిటర్ : సీతార్ల సురేష్ | పేజీలు : 8 | వెల : 6 /-

టిపిటిఎఫ్ అభ్యర్థి వై అశోక్ కుమారుని గెలిపిస్తే టీచర్ల గొంతుకగా పని చేస్తా

డబ్బుసంచులతో వస్తున్న వారిని నిలువరిద్దాం
ప్రభుత్వ విద్య బలోపేతానికి కృషి

జనం వెలుగు, నిజామాబాద్:- టీచర్ ఉద్యోగంలో ప్రవేశించినప్పటి నుండి రిటైర్డ్ అయ్యేంత వరకు ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పనిచేశానని, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి గా ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి గా గెలిపిస్తే టీచర్ల గొంతుకగా పనిచేస్తా అని అన్నారు. జిల్లా కేంద్రంలో వై అశోక్ కుమార్ కు మద్దతిస్తున్న భాగస్వామ్య సంఘాల ప్రెస్ మీట్ జరిగింది. ఈ సందర్భంగా అశోక్ కుమార్ మాట్లాడుతూ, కార్పొరేట్ శక్తులు తమ స్వప్రయోజనాల కోసం డబ్బుసంచులతో వస్తున్నారని, వారిని నిలువరిద్దామన్నారు. ప్రభుత్వ విద్య బలోపేతానికి, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. తెలంగాణ ఉద్యమ కాలంలో మెదక్ జిల్లా జేఏసీ చైర్మన్ గా పనిచేశానని తెలిపారు. అలాగే విద్య అందరికీ సమానమైన విద్య అందాలనే తాపత్రయంతో విద్యా పరిరక్షణ సమితి ప్రొఫెసర్ హారగోపాల్ ఆధ్వర్యంలో పని చేసానని, సామాజిక సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్నటువంటి విద్యావంతుల వేదికలో కూడా రాష్ట్రస్థాయిలో నేను పనిచేసిన నేపథ్యం అంతా కూడా విద్యారంగ ప్రయోజనాలు ఉపాధ్యాయుల అధ్యాపకుల యొక్క సంక్షేమము,అలాగే సామాజిక సంక్షేమం అనేటువంటి నేపథ్యంలోనే పనిచేశాను. నా జీవితమంతా కూడా మొత్తం విద్యారంగం చుట్టే పెన వేసుకున్నటువంటి పరిస్థితి ఉన్నది. నన్ను ఎమ్మెల్సీగా ఎంపిక చేసినట్లయితే అదే ఓర వ డితోనే సభల్లో విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయుల అధ్యాపకుల గొంతుకని అవుతానని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ముందుకు తెచ్చినటువంటి నూతన విద్యా విధానంలో ఒక ఇబ్బందికరమైనటువంటి పరిస్థితి ఉన్నది. విద్య మొత్తం కేంద్ర ప్రభుత్వము అది కేంద్ర ప్రభుత్వ అధీనంలోకి వాళ్ల గుత్తాధిపత్యం లోకి పోయేటువంటి ప్రమాదం ఉంది. దానివల్ల పేద ప్రజలకు మరింత నష్టం జరిగే అవకాశం ఉందని అన్నారు. ఈ ప్రాంతంలో ఉండేటువంటి భాషలో గాని ఈ ప్రాంతంలో ఉండేటువంటి సిలబస్ గాని అందులో రాకుండా పోతున్న పరిస్థితిని కనుక విద్య ఉమ్మడి జాబితాలో ఉండాలంటే దాన్ని అమలు చేయకుండా ఈ ప్రభుత్వం పైన ఒత్తిడి చేయాల్సిన అవసరం ఉంది. ఈ ప్రభుత్వం 15% నిధులు కేటాయిస్తా అని చెప్పింది కానీ ఇప్పటికీ ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇచ్చిన దాంట్లో 7.4% మాత్రమే ఇచ్చేది. ఇప్పుడు ఈ ఆర్థిక సంవత్సరంలో ఈ ప్రభుత్వం వాగ్దానం చేసినటువంటి 15% నిధులు కేటాయించడానికి నిలబడతానని చెప్పారు. పేదలకు ప్రభుత్వ విద్య దూరమవుతున్న పట్టించుకునే వారు కరువయ్యారని టి పి టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు అనిల్ కుమార్ ఆరోపించారు. ధన రాజకీయాలను ఓడించి ఉద్యమ నాయకులను ఎమ్మెల్సీలుగా ఎన్నుకున్నట్లయితే ప్రభుత్వ విద్య బలోపేతం అవుతుందని అన్నారు. గత 36 సంవత్సరాలుగా వై అశోక్ కుమార్ పూర్తిగా ఉపాధ్యాయ ఉద్యమంతో పాటు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారిగా మీ ముందుకు వస్తున్నారు. ఉపాధ్యాయ సంక్షేమం, ప్రభుత్వ విద్యా రంగ పటిష్టతకు కృషి చేస్తూ విద్యా వ్యవస్థ పటిష్ఠతకు కృషి చేస్తాడు తెలిపారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికల ఏజెంట్ కె.వేణుగోపాల్ మాట్లాడుతూ,కరీంనగర్ ఎమ్మెల్సీ అభ్యర్థి వై అశోక్ కుమార్ గెలిచిన తర్వాత కూడా ఉపాధ్యాయుల పక్షాన్ని పోరాడుతాడని తెలిపారు. Sc, st ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ మాట్లాడుతూ, పెండింగ్ బిల్లుల విషయంలో, టెట్ పరీక్ష విషయంలో ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారని చెప్పారు. ఈ కార్యక్రమంలో Tpjac చైర్మన్ dr సూరి జేఏసీ కన్వీనర్ భాస్కర్, టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు వెనిగళ్ళ సురేష్, ప్రధాన కార్యదర్శి పూదారి అరవింద్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడ రమేష్ ప్రధాన కార్యదర్శి గంగాధర్ ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోషన్న టిపిటిఎఫ్ నాయకులు సత్యనారాయణ, గోపి, నగేష్ అలీం, చంద్రశేఖర్ రామ్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

జరగాల్సింది రీసర్వే కాదు రీ పోలింగు

కులగణన రిపోర్టు పట్టుకెళ్లినా రేవంత్ ను పట్టించుకోని అధిష్టానం
ఢిల్లీ పెద్దల కాళ్ళ దగ్గర తెలంగాణ ఆత్మగౌరవం తాకట్టు
స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు జీరో
మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి

జనం వెలుగు, ఆర్మూర్:- తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం జరపాల్సిందీ రీసర్వేలు కాదు రీ పోలింగ్ జరపాల్సిన అవసరం చాలా ఉందని, కాంగ్రెసు ప్రభుత్వం ఏ పథకాన్ని సక్రమంగా అమలు చేయడం లేదని బిఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎంఎల్ఏ ఆశన్న గారి జీవన్ రెడ్డి ఎద్దేవా చేశాడు. నిజామాబాద్ లో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడాడు. అయితే మహా రాష్ట్రంలో మూడు ప్రధాన పార్టీలతో కలిసి పోటీ చేసినా కాంగ్రెస్ ఎందుకు ఘోరంగా ఓడిపోయిందో రేవంత్ రెడ్డి చెప్పాలని ఆయన అన్నాడు. సిఎం 32 సార్లు ఢిల్లీ పోయినా రాహుల్ అపాయింట్ మెంటు రేవంత్ కు దొరకడం లేదని, తాజాగా కులగణన రిపోర్టు పట్టుకెళ్ళినా కాంగ్రెస్ అధిష్టానం సిఎం రేవంత్ ను పట్టించుకోలేదని జీవన్ రెడ్డి ఎద్దేవా చేశాడు. ఆరు హామీలపై ప్రశ్నిస్తారనే భయంతో, రేవంత్ ముఖం చూడడం ఇష్టం లేక రాహుల్ వరంగల్ పర్యటనను రద్దు చేసుకున్నాడని ఆయన అన్నాడు. వరంగల్ రైతు డిక్లరేషన్ అమలు జరగక పోవడం, రుణమాఫీ,రైతు భరోసా, 4000 రుపాయల పించన్లు, తులం బంగారం, ప్రతీ మహిళలకు 2500 రుపాయలు ఆరు గ్యారంటీ లు అమలు కాని హామీలపై ప్రజా గ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందనే భయంతో రాహుల్ గాంధీ తెలంగాణకు రావడానికి భయపడుతున్నాడని జీవన్ రెడ్డి ధ్వజమెత్తాడు. రాహుల్ గాంధీ తీరును చూసి సీఎంను మార్చడానికే ఇదంతా అని కాంగ్రెస్ లో గుస గుసలు మొదలయ్యాయని ఆయన అన్నాడు. భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి వంటి నేతలు ఎవరికి వారే గుంపులుగా విడిపోయి ఢిల్లీలో సీఎం పదవి కోసం పైరవీలు చేసు కుంటున్నారని పాలనను గాలికొ దిలేసారని జీవన్ రెడ్డి మండిపడ్డాడు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఢిల్లీ కాంగ్రెస్ పెద్దల కాళ్ళ దగ్గర తాకట్టు పెట్టారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశాడు. కేసీఆర్ రాష్ట్రానికి సుస్థిర పాలన అందిస్తే రేవంత్ రాష్ట్రాన్ని కుక్కలు చింపిన విస్తరిలా చేస్తున్నాడని ఆయన తెలిపాడు. కొర్రీలు, వాయిదాల పద్ధతి లేకుండా ఏ పథకం అమలు చేసిన దాఖలాలు లేవని ఆయన తెలిపాడు. గతంలో కేసీఆర్ మాటిస్తే అది అప్పటికప్పుడే అమలయ్యే పరిస్థితి ఉండేదని ఆయన అన్నాడు. రాష్ట్ర ప్రజలను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మోసాగించడంలో ఆరితేరిందని ఆయన అన్నాడు. మహాత్మా గాంధీ పేరు చెప్పి, గద్దె నెక్కిన ఈ డూప్లికేట్ గాంధీలు, ఇచ్చిన దొంగ హామీలు, వైఫల్యా లను ప్రజలు ఎండగట్టాలని, దశాబ్దాలపాటు కన్నీటి పాలైన తెలంగాణ బిడ్డలు మళ్ళీ అవే కష్టాలు, అవే కన్నీళ్లలో చిక్కుకుని విలవిల లాడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశాడు. తలకింద పెట్టి తపస్సు చేసినా రేవంత్ ను ఇక తెలంగాణ ప్రజలు నమ్మరని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా ఓడిపోతుందని హామీలు అమలు చేయని కాంగ్రెస్ నాయకులను గ్రామ పొలిమేరల్లోకి రాకుండా తరిమికొట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపాడు. కాంగ్రెస్ బీజేపీలు కలిసి పోటీ చేసినా వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ విజయాన్ని అడ్డుకోలేరని ఆయన దీమా వ్యక్తం చేశాడు.

చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య.

జనం వెలుగు, నిజామాబాద్:- 6 గ్యారంటీల అమలు అందని ద్రాక్ష లాగే మారిందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తప్ప మిగతా కొన్ని పథకాలు ప్రారంభమే కాలేదని వీటితోపాటు రైతాంగ ప్రజా సమస్యల పరిష్కారంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమవుతుందని ప్రజలకు రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతాంగ ప్రజా సమస్యలను పరిష్కరించాలనే డిమాండ్ తో ఈనెల 20న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ భారీ ప్రదర్శన, బహిరంగ సభకు అధిక సంఖ్యలో ప్రజలు హాజరుకావాలని వారు కోరారు. 13-2-2025 న మోపాల్ మండల కేంద్రంలో ఏ ఐ కె ఎం ఎస్ ఆధ్వర్యంలో అగ్గు ఎర్రన్నతో కలిసి ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో భూమయ్య మాట్లాడారు. ప్రధానంగా నేటికీ రెండు లక్షల లోపు రుణమాఫీ పూర్తిగా అమలు కాలేదని, రైతు భరోసా గత రెండు పంట కాలాలకు ఎగ్గొట్టి ప్రభుత్వం వారు ఇచ్చిన హామీ ఎకరాకు 15000 కాకుండా 12 వేలకు గుదించారాని అదికూడా పూర్తిగా రైతు ఖాతాల్లో నేటికీ వేయలేదని వారు అన్నారు. అన్ని పంటలకు క్వింటాలకు 500 రూపాయలు ఇస్తామని ఇప్పుడేమో సన్న రకాల ధాన్యానికి పరిమితం చేశారని వారు అన్నారు. ఇప్పటికైనా అన్ని రకాల ధాన్యానికి అన్ని రకాల పంటలకు బోనస్ ఇవ్వాలని వారు కోరారు. ఈ నెల 20 న జరిగే భారీ బహిరంగ సభకు రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు అగ్గు ఎరన్న,చిన్నయ్య, కట్లే రజినీకాంత్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

హిందు దేవాలయాలపై,పూజారులపైనే దాడులు ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి.



జనం వెలుగు, ఆర్మూర్:- రాష్ట్రంలోని చిలుకూరు ఆలయ పూజారి రంగరాజన్ పై ఇటీవల జరిగిన దాడి ఘటనలో ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశాడు. బిజెపి ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి గురువారం చిలుకూరి బాలాజీ టెంపుల్ పూజారి రంగరాజన్ ను కలిసి మాట్లాడి నిరసన వ్యక్తం చేశాడు. కేవలం హిందు దేవాలయాలపై, పూజారుల పైనే సమాజంలో జరుగు తున్న దాడులను ఉపేక్షించేది లేదని, దోషులను పట్టుకొని ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో కేంద్ర బలగాలు శాంతి భద్రతలను రక్షిస్తాయని ఆయన అన్నాడు. హిందూ ఆలయాలు, పూజరులపై దాడులు చేయడం బాధాకరం అని ఏది అయినా సమస్య ఉంటే చట్టాలు ఉన్నాయి వాటి ద్వారా మాత్రమే పరిష్కరించుకోవాలని ఇలాంటి ఘటనలకు బిజెపి వ్యతి రేకమని ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి అన్నాడు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

జనం వెలుగు, బాల్కొండ:- హైదరాబాద్ నుండి ప్రయాగ రాజ్ వెళ్లుచుండగా బాల్కొండ మండలంలోని చిట్టాపూర్ గ్రామ జాతీయ రహదారిపై గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందాడని బాల్కొండ ఇంచార్జి ఎస్ఐ రజనీ కాంత్ తెలిపాడు. చింతల్ కు చెందిన పోతు రమేష్, చంద్రశేఖర్ చారి, వనం శ్రీనివాస్, పోతు సాయి, విశాల్, వనం సంపత్ రాణాలు కారులో ప్రయాణిస్తుండగా మహారాష్ట్రకు చెందిన లారీ వేగంగా వెళ్ళుతు, కుంభమేళాకు వెళ్ళుతున్న కారు ముందు బాగం నుండి వెళ్ళ డానికి లెఫ్ట్ సైడ్ కు, లారీని మలపడం వలన వెనకాల కారు చిక్కుకునగా ఈ ప్రమాదం సంభవించిందని ఆయన తెలిపాడు. ఇట్టి రోడ్డు ప్రమాదంలో వనం సంపత్ రాణా అక్కడికక్కడే మృతి చెందగా క్షతగాత్రులను ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని ఆయన తెలిపాడు. ఈ ఘటనలో పోతు రమేష్ తీవ్ర గాయాలతో ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడని ఆయన తెలిపాడు. ఈ ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ పై కేసు నామోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపాడు.

రెవెన్యూలో వీఆర్వోల పాత్ర కీలకం
జేడీఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి.

జనం వెలుగు, నిజామాబాద్ :- రెవెన్యూ వ్యవస్థను పటిష్ట పరచడంలో వీఆర్వోల పాత్ర కీలకమని జేడీఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి అన్నారు. నిజామాబాద్ లో బుధవారం ఆయన మాట్లాడుతూ వీఆర్వోల నియామకానికి ప్రభుత్వ జాప్యం తగదని పాత వీఆర్వోలకు రాత పరీక్ష నిర్వహించడం అంటే వారి గత సర్వీసును అవమానించినట్టేనని తీవ్రంగా విమర్శించారు. వీఆర్వోల నియామకం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఒక స్పష్టత లేకపోవడం సరికాదని వెంటనే రాష్ట్రంలోని తహసీల్దార్ కార్యాలయాల్లో విఆర్ఓ లను నియమించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లను వాసు వడ్లూరి డిమాండ్ చేశారు.

డోంకేశ్వర్ మండలం గంగాసముద్ర గ్రామంలో బ్రహ్మసూత్ర శివలింగ ప్రతిష్ఠాపన



జనం వెలుగు, డోంకేశ్వర్:- డోంకేశ్వర్ మండలంలోని గంగాసముద్ర గ్రామంలో బ్రహ్మసూత్ర శివలింగాన్ని ఆలయంలో ప్రతిష్ఠాపించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ మహిపాల్ చారి తెలిపారు. ఫిబ్రవరి 10న ఈ ప్రతిష్ఠాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ నెల 26న మహాశివరాత్రి ఉత్సవాలు జరుగనున్నాయని ఆలయ కమిటీ ప్రకటించింది. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకొని భగవత్ కృపకు పాత్రులు కావాలని కోరారు. బ్రహ్మసూత్ర శివలింగం అనేది అరుదుగా కనిపించే శివలింగాల్లో ఒకటి. దీనిపై ప్రత్యేకమైన గీతలు లేదా రేఖలు ఉంటాయి, ఇవి భక్తులకు విశేషమైన ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తాయి. చుట్టుపక్కల ప్రాంతాల భక్తులు ఈ మహాశివరాత్రి ఉత్సవాల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆలయ నిర్వాహకులు కోరుతున్నారు.

ముసాయిదా జాబితాపై అభ్యంతరాలుంటే తెలియజేయాలి
రాజకీయ పార్టీలను కోరిన అదనపు కలెక్టర్ అంకిత్

జనం వెలుగు, నిజామాబాద్, ఫిబ్రవరి 13: జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా రూపొందించిన పోలింగ్ స్టేషన్ల ముసాయిదా జాబితాను పరిశీలించి, ఏవైనా మార్పులు, చేర్పులు అవసరం ఉంటే సూచనలు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అంకిత్ రాజకీయ పార్టీలను కోరారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీ.సీ హాల్ లో గురువారం ఆయన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కలెక్టర్ పర్యవేక్షణలో జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాల ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాను రూపొందించడం జరిగిందన్నారు. ఈ నెల 11 వ తేదీన జిల్లాలోని 31 మండలాలు, వాటి పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో ముసాయిదా జాబితాను ప్రకటించామని గుర్తు చేశారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాను రూపొందించామని వివరించారు.